నమస్తే తెలంగాణ

మెదక్

వాతావరణం
గరిష్ఠం 30°
కనిష్ఠం 12°

సోమవారం 1, జనవరి 2018 | ntnews.com | పేజీలు 16

నయాసాల్ 2018 జోష్‌ఫుల్

16

ఎన్నో జ్ఞాపకాలు..మరెన్నో ఆనందాలు..మరచిపోని అనుభూతులు కలిగించిన 2017 సంవత్సరానికి టాటా చెబుతూ జిల్లావాసులు కొత్త సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. అసలే ఆదివారం..ఆపై డిసెంబర్ 31 కావడంతో జిల్లా అంతటా నయా జోష్ నెలకొన్నది. ఉదయం నుంచే బేకరీలు, హోటళ్లు కిటకిటలాడగా..నగర శివారు ఆనుకొని ఉన్న ఫాంహౌస్‌ల్లో న్యూఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు రద్దీగా మారగా..బార్లు బార్లా తెరిచి అమ్మకాలు సాగించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– మెదక్, నమస్తే తెలంగాణ

పవర్ ఫుల్లు

- 24 గంటల విద్యుత్ సరఫరా
- ఉమ్మడి జిల్లాలో ప్రయోగాత్మకం..విజయవంతం
- అన్నదాతలకు అద్భుత వరం..
- నేటి నుంచి అన్ని వర్గాలకు ఫుల్ కరంట్
- జిల్లాలో 90 వేల వ్యవసాయ కనెక్షన్లు
- స్వచ్ఛందంగా ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపు
- కెపాసిటర్ బిగింపునకు అన్నదాతల ముందడుగు
- నిత్యం 8.1 మిలియన్‌ల విద్యుత్ సరఫరా
- నిరాటంకంగా విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు సిద్ధం : ఎస్ఈ శ్రీనాథ్
- అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లేన్ల బిగింపు

9



బంగారు తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్న సంచలనాత్మక నిర్ణయం అన్నదాతలకు అద్భుత వరమైంది... అన్నదాత కష్టాలు గుర్తెరిగిన సీఎం కేసీఆర్ రైతన్న శ్రేయస్సు కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నారు... ఇందుకు నిలువెత్తు నిదర్శనమే 24 గంటల కరంట్... ప్రగతి పథంలో ముందుకెళ్లిన 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 కొత్త సంవత్సరం నుంచి నిరంతర విద్యుత్ వెలుగులు వెలుగనున్నాయి. దీంతో సాగు విస్తీర్ణం పెరిగి పసిడి పంటలు పండనున్నాయి. అన్నదాత మోములో ఆనందం వెల్లివిరియనున్నది. కరువుదీర కరంట్ కోసం ముందస్తుగానే 2017 జూలై 16 నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో చేపట్టిన నిరంతర విద్యుత్ సరఫరా ప్రయోగాత్మకంగా విజయవంతమైంది. మెతుకు సీమలో 90 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు నిరంతర విద్యుత్ అందుతున్నది. ప్రతి నిత్యం 8.1 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. నిరాటంకంగా విద్యుత్ సరఫరాకు అదనపు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లేన్ల ఏర్పాట్లను విద్యుత్ అధికారులు సిద్ధం చేశారు. దేశంలోనే వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపే ఏకైక సీఎం మన ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

– మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ



క్లిక్ కొట్టు..సమాచారం పట్టు



- విద్యాభివృద్ధికి యూ-డైస్
- ఆన్‌లైన్‌లో దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల సమాచారం
- వాటిల్లో విద్యార్థుల సంఖ్య, వసతులు, తరగతుల నిర్వహణ వివరాలు
- ఇంటి వద్దే ఉండి తెలుసుకునేలా జాతీయస్థాయిలో ఒకే ఫార్మాట్
- జిల్లాలో కొనసాగుతున్న నమోదు ప్రక్రియ
- ఈ విధానం ఆధారంగానే నిధుల కేటాయింపు
- జిల్లాలో 901 ప్రభుత్వ పాఠశాలలు, 15 కేజీబీవీలు, 19 గురుకులాలు, ఆదర్శ పాఠశాలలు

2

సిద్దిపేటలో మహేంద్రుడు

- ప్రజలకు మరింత చేరువవుతాం...
- దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ పోలీసు వ్యవస్థ
- ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ సత్ఫలితాలిస్తున్నది
- ప్రజల సంపూర్ణ రక్షణే మా లక్ష్యం
- సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసుల పనితీరు బాగుంది
- డీజీపీ మహేందర్‌రెడ్డి
- కొత్తగా నిర్మిస్తున్న కమిషనరేట్ కార్యాలయం పనుల పరిశీలన

3



ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పుట్టిరాజు

వెల్దుర్తి : ముదిరాజ్‌లు అన్ని వర్గాలలో అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరణం వెంకటేశం, మెదక్ జిల్లా అధ్యక్షుడు పుట్టిరాజులు అన్నారు. ఆదివారం మండలంలోని రామంపూర్ గ్రామ ముదిరాజ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లు 40 శాతం వరకు ఉన్నా అన్ని రంగాలలో వెనకబాటుకు గురవుతున్నామని, దీనికి కారణం ఐక్యత లేకపోవడమే కారణమన్నారు.అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా సిద్ధిరాంలు, ఉపాధ్యక్షుడిగా పోచయ్య, కార్యదర్శిగా బాగులు, కోశాధికారిగా శ్రీనులతో పాటు రాజయ్య, ఎల్లం, లక్ష్మి, లలితలతో పాటు పలువురిని సభ్యులుగా ఎన్నుకోగా వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు భానుచందర్, భిక్షపతి, సిద్ధిరాంలుతో పాటు పెద్ద సంఖ్యలో ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు కేసీఆర్ పెద్దపీట



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మధుశ్రీ శర్మ

రామాయంపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రాహ్మణులకు పెద్దపీట వేస్తున్నారని బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు మధుశ్రీ శర్మ అన్నారు. ఆదివారం రామాయంపేటలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేయలేదు.కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక కృషి చేస్తున్నాడన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో కమిటీలను త్వరలో వేస్తామన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో డివిజన్‌ల వారిగా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాస శర్మ,ప్రధాన కార్యదర్శి దేశరాజు రమేశ్‌బాబు,ప్రవీణ్‌కుమార్,శ్రీనివాసశర్మ,రవీందర్‌రావు,ప్రముఖ సిద్ధాంతి కృష్ణమూర్తి శర్మ,వెంకటేశం తదితరులున్నారు.

చేపలు ఎదుగడం లేదని మత్స్యకారుల ఆందోళన



ఘన్‌పూర్ చెరువులో చేపలను చూపుతున్న మత్స్యకారులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ : చెరువులో చేపలు ఎదుగడం లేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఘణపూర్ గ్రామంలో గల చెరువులో మత్స్యకారులు చేపల పెంపకం చేపట్టారు. గత సంవత్సరన్నర కాలం క్రితం 8 లక్షల చేప పిల్లలు చెరువులో వేశారు. వాటిని పట్టేందుకు పయత్నించగా చేపపిల్లలు సుమారు 200 గ్రాముల బరువుతోనే ఉన్నాయి. దీంతో ఆందోళనకు గురైన మత్స్యకారులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటి వరకు సుమారు ఒక్కో చేప 1 కిలో బరువుకు మించి పెరుగాల్సిందని ఇంత చిన్నవిగా ఉండడంలో ఆంతర్యమేమిటని వాపోతున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన 3 లక్షల చేపపిల్లలతో పాటు మరో 3 లక్షల చేపపిల్లలను చెరువులో వదిలామని అన్ని చేపలు పెరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో క్రషర్‌ల వల్ల వెలువడే అమ్మోనియా కాలుష్య కారణంగానే చేపలు పెరుగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్‌లపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని నాగరాజు, మల్లేశ్‌లు వెల్లడించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల ఉపన్యాసకుడికి ప్రశంస

దుబ్బాక,నమస్తే తెలంగాణ : దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల ఉపన్యాసకుడు ఎం.వెంకటరెడ్డికి అరుదైన ప్రశంస దక్కిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజునాయక్ తెలిపారు. ఆంగ్ల ఉపన్యాసకులు రచించిన ది మైటీ అమర్‌సింగ్ రాథోడ్ అను ఆంగ్ల నాటకం, ది కస్టర్డ్ ఆపిల్ బాస్కెట్ అను ఆంగ్ల పద్య సంకలన పుస్తకములు ఆడ్ లిటరమ్ అను అంతర్జాతీయ వార్షిక సంచికలో ప్రచురితమైనట్లు తెలిపారు. ఈ సంచిక యూడీసీ గుర్తింపు పొందిన అంతర్జాలంలో ప్రఖ్యాత సంచికలో ఒకటిగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపన్యాసకుడు వెంకట్‌రెడ్డికి ప్రిన్సిపాల్ రాజునాయక్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంకట్‌రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో రచనలు చేయడం కళాశాలకు గర్వకారణమన్నారు.

క్లిక్ కొట్టు.. సమాచారం పట్టు

- విద్యాభివృద్ధికి యూ-డైస్ దోహదం
- ఆన్‌లైన్‌లో దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల సమాచారం
- వాటిల్లో విద్యార్థుల సంఖ్య,వసతులు, తరగతుల నిర్వహణ వివరాలు
- జాతీయస్థాయిలో ఒకే ఫార్మాట్
- జిల్లావ్యాప్తంగా 901 ప్రభుత్వ పాఠశాలలు

మెదక్,నమస్తే తెలంగాణ : దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల సమస్త సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. జాతీయ స్థాయిలో ఒకే విధానం ఉండేలా యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్(యూ-డైస్) ఫార్మాట్‌ను రూపొందించింది. పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, విద్యాసంస్థల స్థితిగతులు, మౌలిక వసతులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల వివరాలను సంబంధిత ఫార్మాట్ల ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. ఈ పద్ధతి ద్వారా సాధారణ పౌరుడు సైతం కంప్యూటర్‌లో డైస్ కోడ్‌తో పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఆమోదం పొందిన అన్ని విద్యాసంస్థల సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నారు. దీని ఆధారంగానే పాఠశాలలు కళాశాలల విద్యార్థులకు 2018-19 విద్యా సంవత్సరానికిగాను పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, పాఠశాలల నిర్వహణ, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలతో పాటు అభివృద్ధికి సంబంధించిన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లలో కేటాయిస్తారు.

జిల్లాలో విద్యాసంస్థలు...

జిల్లాలో 901 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో ప్రాథమిక పాఠశాలలు 627, ప్రాథమికోన్నత పాఠశాలలు 133, ఉన్నత పాఠశాలలు 141 ఉన్నాయి. ఇవే కాకుండా 15 కేజీబీవి, 12 గురుకుల పాఠశాలలు, 7 మోడల్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 90,105 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 16, గురకుల కళాశాలలు 4, మోడల్ కళాశాలలు7 ఉన్నాయి. మొత్తం విద్యా సంస్థల్లోని విద్యార్థులు, ఉపాధ్యాయు ల సంఖ్య, విద్యార్థుల ప్రగతి, మౌలిక సదుపాయాలు, ఖాళీలు, పోస్టుల మంజూరు వివరాలను ఆయా పాఠశాలల, కళాశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు యూ-డైస్ ఫార్మాట్‌లో పొందుపరుస్తారు. సంబంధిత సమాచారాన్ని మూడెంచెలుగా పరిశీలించి జిల్లా స్థాయికి పంపించి అక్కడ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.



యూ-డైస్ గురించి శిక్షణఇస్తున్న అధికారులు (ఫైల్)

డైస్‌లో పొందు పర్చాల్సినవి..

పాఠశాలలు, కళాశాలలకు సంబంధించిన ఖచ్చితమైన సమగ్ర సమాచారాన్ని ఫార్మాట్‌లో పొందుపర్చాలి. పాఠశాలలు, కళాశాలల్లో టీచర్లు, అధ్యాపకులు, విద్యార్థులు సంఖ్య, పాఠశాలల్లో మౌలిక వసతులు, తరగతి గదులు, పర్నిచర్ తదితరు వివరాలు.ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వివరాలు, కమ్యూనిటీ విద్యార్థుల సంఖ్య ప్రగతి వివరాలు.పాఠశాలల్లో విద్యార్థుల కోసం అమలు చేస్తున్న నైపుణ్య కార్యక్రమాలను నమోదు చేస్తారు.

మూడెంచెల పరిశీలన ఇలా..

డైస్ ఫార్మాట్‌లను మూడెంచెలుగా పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాలలు, కళాశాలల సమగ్ర సమాచారా న్ని ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ఫార్మాట్లలో పొందు పరిచిన సమాచారాన్ని మూడంచెలుగా పరిశీలిస్తారు. ఫార్మాట్ల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు పూరించిన తర్వాత సంబంధిత కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు అందజేస్తారు. ఆయన పరిశీలించిన అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో ఇస్తారు. మండల విద్యాధికారి క్షణ్ణంగా పరిశీలన అనంతరం జిల్లా విద్యాధికారి కార్యాలయానికి పంపిస్తారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు మాత్రం తాము పూరించిన డైస్ ఫార్మాట్లను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారికి అందజేస్తారు.

డైస్ ఫార్మాట్లు సమర్పించే షెడ్యూల్

జిల్లా స్థాయిలో యూ-డైస్‌పై మండల విద్యాధికారి, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, మండలానికో సీనియర్ ఉపాధ్యాయున్ని కేటాయించి ఇదివరకే శిక్షణనిప్పించారు. ఈ నెల 11 నుంచి 13 వరకు హెచ్‌ఎంలు డైస్ ఫారాలను పూరించే ప్రక్రియ పూర్తయింది. 28, 29 తేదీల్లో మండల స్థాయిలో పరిశీలన జరుగనుంది. జనవరి మొదటి వారంలో లోగా జిల్లా స్థాయిలో సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందుపరుచనున్నారు. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పకడ్బందీగా ఫార్మాట్‌లో పూర్తి చేయాలని, అందుకుగాను, శిక్షణ పూర్తి చేసిన హెచ్‌ఎంలు బాధ్యతంగా వ్యవహరించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రంగనాయకసాగర్ రిజర్వాయర్‌తో సస్యశ్యామలం

- ★ నారాయణరావుపేటలో రూ .1.80 కోట్లతో డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- ★ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్ : రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లో మూడు టీఎంసీల నీటిని నింపి చుట్టు పక్కల ప్రాంతాలకు సాగునీటిని అందిస్తా.. గోదావరి జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుంది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందిస్తూ ప్రతి గింజను ప్రభుత్వమే ఐకేపీ ద్వారా కొనుగోలు చేస్తామని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వెల్లడించారు. ఆదివారం సిద్దిపేట మండల పరిధిలోని నారాయణరావుపేటలో రూ.కోటి 80 లక్షలతో నిర్మించనున్న 30 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మించిన రెడ్డి సంఘం భవనాన్ని, రూ.40 లక్షలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తుల గోదాం రూ.16.50 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను, రూ.10 లక్షల సీడీపీ నిధులతో నిర్మించిన శాలివాహన కుమ్మరి భవనం, రూ.7.50 లక్షలతో నిర్మించిన పద్మాశాలి భవనం, హైస్కూల్‌లో డిజిటల్ తరగతి గదులను ప్రారంభించారు. రూ.3 లక్షలతో నిర్మించనున్న వికలాంగుల భవనానికి, రూ. 10 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.16 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పంచాయతీకి నూతన మైక్‌సెట్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ నారాయణరావుపేట గ్రామానికి నాలుగు లేన్ల రోడ్డును నిర్మిస్తున్నామని, సంఘ భవనాలు, రోడ్ల అభివృద్ధి కంటే చెరువులు, చెక్‌డ్యాంలు ముఖ్యమన్నారు. నారాయణరావుపేటలో మూ డు చెరువులుంటే రెండు చెరువులను ఇప్పటికే అభివృద్ధి చేసుకున్నామన్నారు. హైస్కూల్ అదనపు తరగతి గదుల కోసం రూ. 24 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల క్రీడా మైదానం ఏర్పాటు చేస్తామని, అన్ని కులాలకు సంఘ భవనాలు నిర్మించడం శుభసూచకమన్నారు. తెలంగాణ రావడంతోనే నారాయణరావుపేటకు ఆంధ్రాబ్యాంకు వాపస్ వచ్చిందని, బీసీ రెసిడెన్సియల్ పాఠశాల మంజూరైందన్నారు. గ్రామాల్లో భూసమస్యలు పరిష్కరించేందుకు భూరికార్డుల ప్రక్షాళన చేపట్టామన్నారు. నారాయణరావుపేటను మండలం చేయాలని నా మనసులో ఉందని.. సుమారు ఐదు గ్రామాల నాయకులు అంగీకరించడం లేదని వివరిస్తూ వారిని ఒప్పించి మండలం చేస్తానని భరోసా ఇచ్చారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు పోయిన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లా కనెక్షన్, ఎల్‌ఈడీ లైట్లు వేశామన్నారు. గ్రామంలో పంక్షన్ హాల్ ఏర్పాటుకు రూ.50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నారాయణరావుపేట హై స్కూల్‌కు ఎస్ఎస్‌సీ సెంటర్ ఏర్పా టు, లైబ్రరీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రూ.30 లక్షలతో మోడల్ టాయిలెట్లు, వాటర్ సంప్, వంటగది నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి రంగాగౌడ్, ఎంపీపీ ఎర్ర యాదయ్య, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీహరిగౌడ్, జడ్పీటీసీ గ్యార వజ్రవ్వ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు కిష్టయ్య, రాజు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ బూర విజయ, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల్‌రంగం, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు రత్నాకర్, యాదగిరి, రమేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

గ్రామంలోని 30 మంది యువకులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ఎస్‌యూఐకి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి టీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతన సంవత్సర సందర్భంగా కేకు కట్ చేసి పార్టీలో చేరిన వారికి తినిపించారు.



వికలాంగుల సంక్షేమ భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ప్రజలకు మరింత చేరువవుతాం

- 'ఫ్రెండ్లీ పోలీస్' సత్ఫలితాలిస్తున్నది
- ప్రజల సంపూర్ణ రక్షణే మా లక్ష్యం
- డీజీపీ మహేందర్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్: నూతన సంవత్సరంలో ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలో మరింత మెరుగైన సేవలందిస్తామని డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట పర్యటన కోసం హెలికాప్టర్‌లో పొన్నాల పినాకిని క్లబ్‌కు చేరుకున్న డీజీపీ అక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో దుద్దెడ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించారు. సిద్దిపేట కమిషనరేట్ కార్యాలయానికి చేరుకొని అన్ని విభాగాలు పరిశీలించి రిసెప్షన్ సెంటర్‌లో ఉన్న మహిళా కానిస్టేబుల్‌ను ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయి.. ఏ విధంగా ఆన్‌లైన్ చేస్తున్నారని అడిగి తెలుసుకొని అభినందించారు. అత్యాధునిక కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి సీసీ కెమెరాల అనుసంధానం, ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరు, రాపిడ్ కాప్, మెసేజ్ బోర్డు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దిపేట ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో విలేకరుల సమావేశంలో ఆయన ఐజీ స్టీఫెన్ రవీంద్రతో కలిసి మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి శాంతిభద్రతలు పునాది లాంటివన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్ పరిధుల్లో ఆధునిక సాంకేతికను వినియోగిస్తూ శాతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే నంబర్ –1గా తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం రాష్ట్రంలో అన్ని జిల్లాలు, కమిషనరేట్ పరిధిలలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. సమాజంలో శాంతిభద్రతలు బాగుండాలి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు భద్రత కల్పించే విధంగా పోలీసు యంత్రాగం పనిచేస్తుందన్నారు. సమాజానికి శాంతిభద్రతలు ఒక ఫౌండేషన్ లాంటివి. ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్నప్పుడు సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో మూడున్నర ఏండ్లుగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేసింది. తెలంగాణ పోలీసు వ్యవస్థ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో సత్ఫలితాలనిస్తుందన్నారు. ప్రజలు, పౌర సమాజాన్ని ప్రభుత్వంలోని అన్ని శాఖలను భాగస్వాములను చేసి పోలీసు వ్యవస్థను రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేస్తామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎలా పనిచేయాలి, ప్రజాభీష్టం మేరకు ఎలా వ్యవహరించాలి అనే వాటిపై సమీక్షిస్తామన్నారు. ప్రజలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే తెలంగాణ పోలీసు లక్ష్యమన్నారు. థర్డ్ పార్టీ ఎంక్వైరీ విధానం ద్వారా పోలీసుల పనితీరులో మరింత మార్పు వస్తుందన్నారు. పేద, ధనిక అనే తారతమ్యాలు లేకుండా అందరినీ ఆదరిస్తారనే నమ్మకం తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసుల పనితీరు బాగుందన్నారు. సిద్దిపేట సీపీ శివకుమార్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

డీజీపీ రివ్యూ

సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎస్‌ఐలు, సీఐలు, ఏసీపీలు, అడిషనల్ డీసీపీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 2017లో నమోదైన కేసులు, నూతన టెక్నాలజీ గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీజీపీకి సీపీ శివకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై కమ్యూనిటీ పోలీసింగ్‌పై ముందుకు సాగాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో దేశంలో తెలంగాణ పోలీసులకు మంచి పేరుందన్నారు. ప్రజలే బాసులుగా పోలీసులు సేవలందించాలన్నారు. శాంతిభద్రతలు, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై దిశానిర్దేశం చేశారు.


డ్యామ్ వద్ద పర్యాటకుల రద్దీ

అభయారణ్యం..

పర్యాటక వినోదం

హవేళిఘణపూర్: పోచారం అభయారణ్యానికి వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభయారణ్యాన్ని వీక్షించే వీలు కల్పించడంతో పర్యాటకుల తాకిడి పెరిగింది. ఆదివారం వాహనాల్లో అభయారణ్యంలో తిరుగుతూ జింకలు, దుప్పిలు జంతువులను వీక్షించారు. ఆహ్లాదంగా గడిపారు. బోటింగ్ చేస్తూ సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు సిబ్బంది రాములు తదితరులు పర్యవేక్షించారు.


పోచారం అభయారణ్యం వద్ద పర్యాటకులు

జింకకు పండ్లు తినిపిస్తూ..


ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట: పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి ఏడుపాయలకు చేరుకున్న భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు చేశారు. దుర్గామాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. 2017 సంవత్సరం చివరి రోజు కావడంతో భక్తుల సందడి కనిపించింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దుర్గామాతను దర్శించుకొని ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. బ్రాహ్మణులు నర్సింహచారి, శంకర్‌శర్మ, పార్థివశర్మ, రాములుశర్మ పూజలు చేశారు. ఏడుపాయల చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఈవో వెంకటకిషన్‌రావు, ఆలయ సిబ్బంది రవికుమార్, సిద్దిపేట శ్రీనివాస్, సూర్య శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు భక్తులకు సేవలందించారు.


దుర్గామాత మండపంలో భక్తుల సందడి


ఆలయం వెలుపల క్యూలైన్లలో భక్తులు

డిప్యూటీ స్పీకర్

జన్మదిన పోస్టర్ ఆవిష్కరణ



మెదక్, నమస్తే తెలంగాణ: ఈనెల 6న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని డిప్యూటీ స్పీకర్ స్వగృహంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్రాగౌడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదేరోజున క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కారక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు పబ్బ రమేశ్, కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: జిల్లా ప్రజలకు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు జిల్లా అన్ని రంగాల్లో ప్రగతి దిశగా పయనించాలని.. జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

సంతోషంగా గడుపాలి



మెదక్ జిల్లా ప్రజలు, అధికారులు, అనధికారులకు కలెక్టర్ భారతి హోళికేరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో గడుపాలని, అభివృద్ధిలో భాగసామ్యులు కావాలని ఆకాంక్షించారు.

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్



For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహెలన్
3) మార్వల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెట్టర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ టూల్స్‌ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధానతత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ టోనీస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్‌వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెక్లెవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖి

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) ఆర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టు స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజెల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజెనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలీబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

JUNIOR INTER ENGLISH

GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



Mention the number of syllables in any four of the following words

1. family	2. Reign
3. One	
4. Alas	5. Natural
6. Greeting	7. Clearly
8. Arrive	9. Knit
10. Snow	11. Sharp
12. Perpetrate	13. Avidly
14. Relentless	15. Important
16. Pleasure	17. Freeze
18. Mould	19. Disconcerted
20. tournament	21. Friend
22. Eighteen	23. Synonym
24. Absolute	25. Agitate
26. Quick	27. Insolently
28. Knight	29. Tiger
30. Fuming	31. Measly
32. Googly	33. Moral
34. Ridiculous	35. Delightfully
36. mother	37. Friendly
38. Dictation	
39. Corporation	
40. Together	41. Moral
42. Praying	43. Arrive
44. Prepare	45. Widow
46. Forgo	47. Scrutiny
48. Stumping	49. Eye ball
50. Spurious	51. Staunch
52. Liberty	53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r	26. Tomb- b
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- w	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

మెదక్
ntnews.com ntmedak.com

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- అందుబాటులో రవాణా సౌకర్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు

మెదక్ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారంతోనే గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మారి పోతున్నాయి. రోడ్లను చూసి అభివృద్ధిని అంచనా వేయవచ్చనే కొత్త విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం అక్షరాల అమలులోకి తెస్తుంది. కోట్లాది రూపాయల తో మారుములా ప్రాంతాల రహదారులు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది. గ్రామాలు అభివృద్ధి కోసం రవాణ సౌకార్యాన్ని పూర్తి స్థాయిలో మెరుగు పరుస్తుంది. ఉమ్మడి మండలంలో మెదక్ మండల పరిధిలోని 35 గ్రామాలు, 25 తండాలు గతంలో రోడ్లు సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన అనంతరం హవేళిఘణపూర్, మెదక్ మండలాలలోని వెంకటాపూర్, బూర్గుపల్లి, చిట్యాల, మంబోజిపల్లి, రాయిన్‌పల్లి, పాతూర్, జక్కన్నపేట్ నుంచి మెదక్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం పనులు ప్రగతి పథంలో ఉన్నాయి. వెంకాటాపూర్ తండాకు,పాతూర్‌తండాకు,వివిధ తండాలకు సింగల్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఇలాగే ప్రతి గ్రామంలో మారుమూల ప్రాంతాలల్లో రోడ్ల నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రవాణాసౌకర్యంలేక గ్రామాల అభివృద్ధి కుంటు పడ్డింది. దీంతో మూడేళ్లలోపే రెట్టింపు స్థాయిలో అభివృద్ధికి కృషిచేయడం విశేషం. రహదారులు తండాలతో పాటు పలు లింకు రోడ్లను మెరుగుపరుస్తున్నారు.ఇప్పటికే మారుముల గ్రామాలు, తండాల రోడ్లు సౌకర్యం కల్పించడంతో ప్రజల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెదక్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్ నంబర్లు

మెదక్	9392037100
మెదక్‌మున్సిపాలిటీ	9440189965
మెదక్ కలెక్టరేట్	9490010025
మెదక్ రూరల్	9989936308
చిన్నశంకరంపేట	9959041961
హవేళిఘనపూర్	9542522093
పెద్ద శంకరంపేట	9441216720
పాపన్నపేట	9396411142
టేక్మాల్	9949504071
రేగోడ్	9949987965
అల్లాదుర్గం	9441647810

చందాపూర్‌లో స్వచ్ఛభారత్


మురుగు కాలువలు శుభ్రం చేస్తున్న యువకులు

చిన్నశంకరంపేట: మండల పరిధిలోని చందాపూర్‌లో ఆదివారం యువజన సంఘా ల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మురుగు కాలువలు, రోడ్లను శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో పట్టణం మరింత అభివృద్ధి

- పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్



మెదక్, నమస్తే తెలంగాణ: గత అనుభవాలకు పదునుబెట్టి కొత్త ఏడాదిలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకుపోనున్నట్లు మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మాట్లాడారు. పాత ఏడాది 2017లో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని కొత్త ఏడాది 2018లో డిప్యూటీ స్పీకర్ పద్మావేందర్‌రెడ్డి సహకారంతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. పట్టణం అభివృద్ధిపై డిప్యూటీ స్పీకర్ చిత్తశుద్ధితో ముందుకు వెళ్లుతుందన్నారు. జిల్లా కేంద్రం అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయిస్తున్నరన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు మల్లికార్జున్‌గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వేంకటేశ్వర ఆలయంలో అన్నదానం


అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిద్ధిరాములు

చేగుంట: అన్నిదానాల కన్న అన్నదానం మిన్న అని చేగుంట మండల వస్త్రవ్యాపారుల సంఘం అధ్యక్షుడు స్వర్గం సిద్ధిరాములు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రామానికి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిద్ధిరాములు మాట్లాడుతూ వైకుఠ ఏకాదశి సందర్భంగా తల్లిదండ్రుల ఆశీస్సులతో ప్రతి నెల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు సిద్ధిరాము లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త బచ్చుసుదర్శన్, చేగుంట పట్టణ వస్త్రవ్యాపార సంఘం అధ్యక్షుడు చాముండేశ్వరి రమేశ్, చేగుంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జగన్‌గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, వాసవీక్లబ్ అధ్యక్షుడు పరం జ్యోతిఉన్నారు

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య


శ్రీనివాసరావు మృతదేహం

కొల్చారం: భార్య భర్తల విడాకుల కేసు కోర్టులో నడుస్తున్నందున తీవ్ర మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. మండల పరిధధిలోని అంసాన్‌పల్లి గ్రామానికి చెందిన దేవర రామరావు చిన్నకు మారుడు దేవర శ్రీనివాసరావు (42)ఇంటిలోనే పురుగుల మందు సేవించి ప్రాణాలు తీసుకున్నాడు. ఇతని భార్య దేవర ప్రసన్నతో విభేదాలతో విడాకుల కేసు కోర్టులో నడుస్తుంది. దీంతో మనస్తాపానికి గురైన శ్రీనివాసరావు ఇంట్లోనే విషం తాగి మృతిచెందాడు. కాగా వీరికి 14 సంవత్సరాల కూతురు సుజిత్, ఏడు సంవత్సరాల వయస్సు కల్గిన కొడుకు అభ్యుజిత్‌లు ఉన్నారు. కొల్చారం ఎస్సై పెంటయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.

తిరుపతిరావు కమిటీ సిఫార్సులను రద్దు చేయాలి

మెదక్, నమస్తే తెలంగాణః ప్రైవేట్ పాఠశాలలకు అనుగుణంగా తిరుపతిరావుకమిటీ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బస్వరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంవత్సరానికి ఒకసారి పదిశాతం ఫీజులు పెంచమని సిఫార్సును వెంటనే విరమించుకోవాలని ఆయన అన్నారు. తిరుపతిరావు కమిషన్ సిఫార్సులు విద్యను వ్యాపారంగా మార్చే విధంగా ఉన్నాయని బస్వరాజ్ అభిప్రాయపడ్డారు

నేత్రపర్వంగా లక్ష పుష్పార్చన


లక్ష పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

మిరుదొడ్డి : మండల కేంద్రంలోని సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా సీతారామ చంద్ర స్వామిలకు భక్త జనులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వర్ధాచార్యులు, రాజగోపాల చారి, పార్థసారధి, ఆలయ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మల్లయ్య, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

మాచిన్‌పల్లిలో మద్యపాన నిషేధానికి ప్రతిజ్ఞ

దౌల్తాబాద్: గ్రామంలో మద్యం అమ్మకాలపై మహిళలు కదం తొక్కారు. దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి గ్రామంలో మద్యం అమ్మరాదు.. కొనరాదని గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి తీర్మానం చేశారు. మద్యం తాగడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అందుకోసం ప్రజలంతా మద్యంను నిషేధిద్దామని గ్రామపంచాయతీ వద్ద చర్చించుకున్నారు.

కరీంనగర్‌ను గ్రామపంచాయతీ చేయాలి


జేసీ నాగేశ్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాంపూర్ కరీంనగర్ గ్రామస్తులు

చేగుంట: కరీంనగర్ గ్రామపంచాయతీని ఏర్పాటు చేయాలని రాంపూర్ కరీంనగర్ గ్రామాల ప్రజలు మెదక్ జాయింట్ కలెక్టర్ నాగేశ్‌కు వినతి పత్రం సమర్పించారు.రాంపూర్ మధిర గ్రామమైన కరీంనగర్‌ను ప్రత్యేక గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డిని కలువడంతో సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యేరామలింగారెడ్డి మెదక్ జిల్లా కలెక్టర్‌కు రాసిన లెటర్‌ను రాంపూర్,కరీంనగర్ గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు మెదక్ జేసీ నాగేశ్‌కు కలిసి వినతి పత్రం సమర్పించారు.వినతి పత్రం సమర్పించిన వారిలో సాయికుమార్, స్వామి, సుదర్శనం,ఎం స్వామి,రఫీ,సలీం,యాదగిరి, అంజయ్య, చంద్రం,సత్యగౌడ్ తదితరులున్నారు

పోతారెడ్డిపేట ఫీడర్ చానల్‌లో కల్వకుంట రైతులకు ఆర్డీవో హామీ


ఆర్డీవోను కలిసిన పోతారెడ్డి సర్పంచ్, రైతులు

దుబ్బాక,నమస్తే తెలంగాణ : దుబ్బాక మండలం పోతారెడ్డిపేట పెద్ద చెరువు ఫీడర్ చానల్ కోసం ప్రభుత్వానికి భూములు అందించిన రైతులకు నష్టపరిహారం అదనంగా ఇవ్వాలని కోరుతూ పోతారెడ్డిపేట సర్పంచ్ చింతల జ్యోతికృష్ణ ఆధ్వర్యంలో కల్వకుంట రైతులు మెదక్ ఆర్డీవో నగేశ్‌ను కలిశారు. పోతారెడ్డిపేట పెద్ద చెరువు కోసం పోతారెడ్డిపేటతో పాటు తాళ్లపల్లి, చిన్ననిజాంపేట, రామేశంపల్లి, నగరం గ్రామాలతో పాటు రామయంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రైతుల భూములు ప్రభుత్వానికి అప్పగించారు. ఇందుకు నష్టపరిహారం కూడా ప్రభుత్వం నుంచి బాధిత రైతులకు అందజేశారు. ఎకరానికి రూ.4.60 లక్షలకు గానూ అదనంగా మరో రూ.40వేలు ఇవ్వాలని రైతులు మెదక్ ఆర్డీవోకు విన్నవించారు. ఇందుకు ఆయన సానుకుంగా స్పందించారని , ఈవిషయంపై ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ జ్యోతికృష్ణ తెలిపారు. వీరితో పాటు నగరం, చిన్ననిజాంపేట సర్పంచ్‌లు జీడిపల్లి రవి, శేర్ల కైలాశ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.

ఎమ్మెల్యే సోలిపేటతోనే అభివృద్ధి సాధ్యం

మిరుదొడ్డి : నాటి పాలకుల నిర్లక్ష్యం మూలంగా అభివృద్ధి పథంలో వెనుకబడిన మిరుదొడ్డి మండలాన్ని సీఎం కేసీఆర్ అనుగ్రహంతో శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రంగంలో అభివృద్ధిలో శరవేగంగా ముందుకు వెళ్తున్నదని మిరుదొడ్డి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపురెడ్డి అన్నారు. ఆదివారం మిరుదొడ్డి ఏఎంసీ చైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో రూ. 25 లక్షలతో, మండల కేంద్రంలో రూ.75 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం, రూ.12 వేల నిధులతో వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. గత పాలకులు నిర్ల్యంతో 16 గ్రామ పంచాయతీల్లో ఏ ఒక్క అభివృద్ధి పని జరిగిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు.

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్ – 9985099418
2. రామాయంపేట – 9440020503
3. చేగుంట – 7730058500
4. వెల్దుర్తి – 9908558556
5. రామాయంపేటరూరల్ –9440952406
6. మనోహరాబాద్ –9010734002

బాలికలు చదువులో ముందుండాలి

- కస్తూర్బా గాంధీ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు
- వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమానికి హాజరైన ఇన్‌చార్జి విద్యాధికారి నర్సింహులు



హాజరైన బాలికలు



విద్యాధికారిని ఆహ్వానిస్తున్న బాలికలు



ఉపాధ్యాయులతో ఇన్‌చార్జి ఎంఈవో నర్సింహులు

రామాయంపేట: సమాజంలో బాలికల పాత్ర గొప్పది బాలికలమనే భావనను మరిచిపోవాలి ముందు తరాలకు పనికి వచ్చేలా విద్యను అభ్యసించాలని రామాయంపేట ఇన్‌చార్జి మండల విద్యాధికారి నర్సింహులు,కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ధరణి కుమారిలు పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌చార్జి నర్సింలును బాలికలు ఘనంగా స్వాగతించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల కోసమే వాయిస్ ఫర్‌గర్ల్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో బాలికలు కౌమార దశలో చేపట్టే స్థితిగతులపై ఉపాధ్యాయులు బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల కోసం అన్నిరకాల చర్యలను చేపడుతున్నారన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం,పాఠ్యపుస్తకాలు,ఉచిత చదువు,అన్నిరకాల వసతులుతో పాటు మాంసాహారంతో భోజనం పెట్టిస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.బాలికలు మంచి చదువులు చదవి బాలురకు దీటుగా ముందుకు నడవాలన్నారు. ప్రైవేటు విద్యకు దీటుగా ప్ర భుత్వ బడులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీతా, రాజేశ్వరి, రేఖ,సుజాత, ఆండాలు, జాస్మిన్, సమత, శోభారాణి తదితరులున్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు



వేంకటేశ్వరాలయంలో పల్లకీ మోస్తున్న ఆలయ కమిటీ

రామాయంపేట:రామాయంపేట,నిజాంపేట మండలాల్లోని ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఆదివారం చల్మెడ శ్రీ తిరుమలనాథ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేశ్ ఆధ్వర్యంలో మంగళహారతులునైవేద్యాలను సమర్పించారు. రామాయంపేటలోని వేంకటేశ్వరాలయంలో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వేదబ్రాహ్మణులు పూజా కార్యక్రమాలను చేపట్టి అన్నదాన కార్యక్రం ప్రారంభించారు.

మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అడవిపందులు



బాధితుడు కిషన్

రామాయంపేట:మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేసిన సంఘటన రామాయంపేట పంచాయతీ పరిధిలోని గొల్పర్తిలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధిడి వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మల్యాల కిషన్ తనకున్న రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను విత్తుకున్నారు. ఇప్పుడిప్పుడే కంకులు పడుతున్న పంటపై రాత్రి అడవిపందులు దాడి చేయడంతో పంటంతా ధ్వంసమైంది. దింతో రైతుకు సుమారు రూ. 50వేల ఆస్తి నష్టం వా టిలినట్లు బాధితుడు విలేకరులకు తెలిపాడు. ఫారెస్టు అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. పంటతో పూర్తిగా నష్టపోయిన తనకు ప్ర భుత్వం ఆస రా కల్పించాలని బాధితుడు వేడుకున్నారు.

గీతా స్కూల్‌లో నూతనసంవత్సర వేడుకలు



పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: తూప్రాన్ గీతా స్కూల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.విద్యార్థులు వేషధరణలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు మట్లాడుతూ బాపూజీ కలలు కన్న రాజ్యం కోసం విద్యార్థులు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఉషా, డైరెక్టర్‌లు రాఘవేందర్, నారాయణగుప్తా, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రేంరాజ్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

చేగుంట: దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నెభూపాల్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం చేగుంటలోని ఐబీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపితానికి కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

చేగుంట: చేగుంట వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. చేగుంటలోని వాసవీక్లబ్ సభ్యులు చోల్లేటి పద్మ లక్ష్మీనర్సయ్యల మనుమడు మణిదీపక్ పుట్టిన రోజు సందర్భంగా చేగుంటలోని హనుమాన్ ఆలయ ఆవరణలో 40మంది పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వప్రసాద్, వాసవీవనిత క్లబ్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి సంధ్యారాణి, నాగరాజు,ఈవో భిక్షపతి,వాసవీ క్లబ్ సభ్యులు తొడుపునూరి రాజు, చాముండేశ్వరి రమేశ్,జూకంటి రాజు,రామచంద్రం,అశోక్,రిటైర్డ్ ఉద్యోగులు చంద్రశేఖర్ తదితరులున్నారు.

కంటి అద్దాల పంపిణీ



అద్దాలను అందజేస్తున్న మున్నూర్‌కాపు సంఘం నాయకులు

చేగుంట: ఈనెల2న ఇబ్రహీంపూర్‌లో ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించనున్నట్లు చేగుంట మున్నూర్ కాపు సంఘం అధ్యక్షుడు సికిందర్ పేర్కొన్నారు. పెద్దశివునూర్‌లో కంటి వైద్యపరీక్షలు చేయించుకున్న75మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా సికిందర్ మాట్లాడుతూ మున్నూర్‌కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల2న పుష్పగిరి కంటి దవాఖాన రోటరి క్లబ్ మేడ్చల్ వారి సహకారంతో ఇబ్రహీంపూర్‌లో వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని, అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందజేయ నున్నమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో సికిందర్‌తో పాటు,లింగమూర్తి,పెద్దశివునూర్ గ్రామ ఉపసర్పంచ్ మున్నూర్ రామచంద్రం,ప్రవీణ్,నర్సింహులు,మహిపాల్,ఆంజనే యులు, సంజీవ్,అశోక్, భూపతి తదితరులున్నారు.

ఉత్సాహంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం



మల్కాపూర్‌లో



ఘణపూర్‌లో యువకులు, చిన్నారులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: మండలంలోని ఘణపూర్‌లో 41వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గ్రామపంచాయతీ నుంచి ఆటో స్టాండ్ వరకు రోడ్డుకిరువైపుల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి చెత్తను ఊడ్చారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ టీం సభ్యులు, చిన్నారులు సైతం పాల్గొన్నారు. మల్కాపూర్‌లో 109వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బ్లాక్ కార్యక్రమంలో యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే దమ్మక్కపల్లి, గుండ్రెడ్డిపల్లి గ్రామల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆ గ్రామ ప్రజలు పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు.



ముప్పిరెడ్డిపల్లిలో

మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛభారత్ కొనసాగుతుంది. మండలంలోని కూచారం, ముప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆదివారం రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు.

రికార్డుల ప్రక్షాళన రైతులకు వరం



కోనాయిపల్లిలో 1బీ నకళ్లను అందజేస్తున్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

తూప్రాన్, నమస్తేతెలంగాణ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం రైతులకు ఓ వరం లాంటిదని కోనాయిపల్లి (పీటీ) సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం కోనాయిపల్లిలో శనివారం రాత్రి భూ ప్రక్షాళన రెండో గ్రామసభ కార్యక్రమం జరిగింది. వీఆర్‌వో జైభరత్‌రెడ్డితో కలిసి నిర్వహించిన సభలో రైతులకు 1బీ నకళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయంలో రైతుల సమస్యలన్నీ పరిష్కారమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలకృష్ణారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌ఐ పరుశురాంకు అభినందన



ఎస్‌ఐని సత్కరిస్తున్న యువజన సంఘాల సభ్యులు

తూప్రాన్, నమస్తేతెలంగాణ: సీఐగా పదోన్నతి పొందిన ఎస్‌ఐ పరుశురాంకు తూప్రాన్‌కు చెందిన వివిధ యువజన సంఘాల యువకులు శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. తూప్రాన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తుండగా పదోన్నతి రావడంతో కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని పదోన్నతులు పొంది ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మట్లాడుతూ తనపై ప్రేమానురాగాలు చూపుతూ పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛతకు నడుంకడుదాం



యాదగిరి

రామాయంపేట: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రామాయంపేటలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ముందుకు సాగుదామని జిల్లా లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ దేమో యాదగిరి పేర్కొన్నారు. ఆదివారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న మంచి పనులకు సహకరిద్దామన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి ముందుకు రావడం హర్షనీయమన్నారు.

పీఆర్టీయూ క్యాలండర్ ఆవిష్కరణ

రామాయంపేట:పీఆర్టీయూ క్యాలండర్‌ను రామాయంపేట ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి ఆవిష్కరించారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఉపాధ్యాయులందరూ 2017–18 సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలన్నారు.ఉత్తీర్ణత శాతాన్ని పెంచితేనే ఉపాధ్యాయులకు గౌరవం దక్కుతుందన్నారు.ఆవిష్కరణలో మండల శాఖ అధ్యక్షుడు నర్సాగౌడ్,గోపాల్‌రెడి, ఆశాయ్య, ప్రమోద్,సురేశ్,శ్రీనివాస్,రేఖ,కవిత తదితరులున్నారు.



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి

జ్ఞాపకాల నిధి.. డైరీ

మెదక్, నమస్తే తెలంగాణ : జీవితంలో మంచిచెడులు సర్వ సాధారణం.. మధుర క్షణాలను జీవితాంతం పదిలంగా ఉంచు కుంటే బాగుంటదనిపిస్తుంది. ఈ క్రమంలోనే వాడకంలోకి వచ్చింది డైరీ. మన జీవితంలోని రోజు వారి కార్యకలపాలను అందులో రాసుకుంటె అవసరమైనప్పుడు వాటి గురించి మళ్లీ తెలుసుకునే వీలుంటుంది. మనిషి తనను తాను తీర్చిదిద్దుకు నేందుకు అవకాశం ఉంటుంది. ఈ డైరీ పుట్టుక వెనుక ఆసక్తి కరమైన కథనం ఉంది. ఆ డైరీ పుట్టుక గురించి 'నమస్తే తెలం గాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.

జీవితం అన్నాక ఎన్నో ఒడిదొడుకులుంటాయి. కష్టసుఖాలు వచ్చి పోతుంటాయి. చాలా మంది తమ నిత్య జీవితంలో ఎదు రయ్యే అనుభవాలెన్నింటినో డైరీలో అక్షర రూపం ఇస్తారు. జయాపజయాలు, చేదు జ్ఞాపకాలు, మధురానుభూతులు ఇలా ఒకటేమిటి తమ జీవిత మజిలీలోజరిగే ఘటననూ దినచర్యలో రాసుకుంటారు. పర్యటనలు, విహార యాత్రలనూ నిక్షిప్తం చేస్తారు. ఆ మధుర జ్ఞాపకాలను జీవిత కాలం భద్రపరుకుం టారు. ప్రాణ స్నేహితుడికి, ఇష్టసఖికి, తల్లిదండ్రులకు సైతం చెప్పని విషయాలను కొందరు తమ వ్యక్తిగత డైరీల్లో పొందు పరుస్తారు. తమ అనుభూతులను గనిగా మారు స్తారు. చాలా మంది నిజాలు రాసుకునేందుకే డైరీకు ఎక్కువ విలువ ఇస్తారని చెబుతుం టారు.

> కదిలే కాలంతో కలిసి నడిచేది.. నిత్య అనుభావాలను, జీవిత కాలం భద్రపరిచేది.. జీవనయానాన్ని అక్షరబద్ధం చేసేది.. కష్టాలు, కన్నీళ్లను పంచుకునేది ఒక్క డైరీ మాత్రమే..! డైరీ జ్ఞాపకాల మాలిక, మనలోని మనోవేద నకు, మధుర క్షణాలకు వేదిక.. గతించిన కాలాన్ని కళ్ల ముందు ఆవిష్కరించే కరదీపిక. అందుకే కొందరు డైరీని ప్రియ నేస్తంగా భావిస్తారు. జీవితకాలం అంటిపెట్టుకుని గతించి కాలాన్ని ఆత్మీయంగా నెమరేస్తారు.



- డైరీ ప్రస్తావన 1580లోనే
- 1703లో తొలి డైరీని రాసిన వ్యక్తి శామ్యూల్ పైవస్





చరిత్రలో తొలి డైరీ ప్రస్తావన గ్రీసు దేశంలో 1580లో మొద లైంది. 1605లో బెన్‌జాన్సన్ అనే చరిత్ర కారుడు తన 'వాల్పోనీ' అనే గ్రంథంలో తొలిసారిగా 'డైరియం' అనే పదాన్ని వాడారు. 'డైరియం' అనే లాటిన్ పదానికి అర్థం రోజు వారి భత్యం లేదా రోజువారి జీతం అని అర్థం. కాల క్రమేనా ఈ పదమే డైరీగా వాడకంలోకి వచ్చిందని లండన్‌కు చెందిన ఎటిమాలాజీ నిఘంటువు స్పష్టం చేసింది. డైరీలో రోజువారి జీతం గురించి రాసే వారు. పూర్వపు రోజుల్లో డైరీలను ప్రముఖులు మాత్రమే రాసేవారు. తొలి డైరీని రాసిన వ్యక్తిగా 16వ శతబ్దా నికి చెందిన శామ్యూల్ పైవస్‌ను పేర్కొనడం జరి గింది. ఈయన రాసిన డైరీలన్నీ నేటికి కేంబ్రిడ్జి మాగ్దా లిన్ కళాశాల గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం జరిగింది.

తొలి డైరీ 1703లో..

తొలి డైరీ 1703లో లండన్‌లో తయారయింది. 19వ శతాబ్దం నుంచి ప్రముఖులు రాసిన డైరీలను పుస్తక రూపంలో ముద్రించడం ఆరంభమైంది. నేడు మన మార్కెట్లో చూస్తున్న ఆధునిక డైరీల రూపాన్ని 1908లో రూపొందిం చారు. తొలి ఉమన్స్ డైరీని 1913లో డిజైన్ చేయడం జరిగింది. అప్పట్లో పురుషులకు అమ్మే డైరీలను మెన్స్ క్యాలెండర్ అని, స్త్రీలకు విక్రయించే వాటిని వాఫర్ డైరీలని పిలిచే వారు. డైరీ లలో ప్రధానంగా సాధారణ డైరీలు, పాకెట్ డైరీలు, డెస్కు డైరీలు, డెస్కు ఆర్గనైజర్లు, ప్రొఫెషనల్ డైరీలు ఈలా ఎన్నో రకాల డైరీలు అందుబాటులోకి వచ్చాయి. ఇవి గాక పురుషు లకు, మహిళలకు ప్రత్యేక డైరీలు నేడు మార్కెట్లోకి వస్తున్నాయి. అలాగే ప్రొఫెషనల్ విభాగంలో ఐఏఎస్, ఐపీఎస్, ఇంజినీర్లు, డాక్టర్లు తదితర వారికి అధికారులకు ప్రత్యేకమైన డైరీలు తయారు చేస్తున్నారు. అంతే గాకుండా ఆయా రంగాల్లో సంస్థలు, పరిశ్రమలు, కార్యాలయులు, సంఘాలు, రాజకీయ పార్టీలు సైతం డైరీలను ముద్రిస్తున్నాయి. మరి కొంత మంది ప్రముఖులు వారి వారి పేర్లపైనే కాకుండా కుటుంబీకుల జ్ఞాప కార్థం కోసం డైరీలను ముద్రించి ఉచితంగా అందజేస్తున్నారు.

మన దేశంలో..

మన దేశంలో డైరీల తయారీ 1949 నుంచి ప్రారంభమ య్యాయి. దేశ వ్యాప్తంగా వేలాది సంస్థలు డైరీలను తయారు చేస్తున్నాయి. మన దేశంలో డైరీల వ్యాపారం కోట్ల రూపాయ లలో కొనసాగుతుంది. తమిళనాడులోని శివకాశికి సింగపూర్, మలేషియా, తైవాన్ తదితర దేశాల నుంచి కోట్ల రూపాయల విలువ చేసే డైరీల ఆర్డర్లు వస్తుంటాయి. లెదర్‌తో చేసే డైరీలకు దేశ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండడంతో లెదర్ డైరీలకు ఎక్కువ సంస్థలు ప్రాధాన్యతనిస్తున్నాయి.

మిషన్ కాకతీయ-4కు సిద్ధం

- మండలంలో 33 చెరువులు, కుంటల పునరుద్ధరణకు ప్రతిపాదనలు
- కొనసాగుతున్న రెండు, మూడో దశ పునరుద్ధరణ పనులు
- నెరవేరుతున్న ప్రభుత్వ లక్ష్యం..

వెల్దుర్తి: గ్రామాలకు పట్టుకొమ్మలైన చెరువు, కుంటలను పున రుద్ధరణ చేసి కాకతీయుల కాలం నాటి పూర్వవైభవాన్ని కల్పిం చడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ-4వ దశకు మండలంలోని చెరువులు, కుంటలు సిద్ధంగా ఉన్నాయి. నాలుగో దశలో పునరుద్ధరణ కోసం 33 చెరువులు, కుంటల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని త్వరలోనే మంజూరు కానున్నట్లు సంబంధిత శాఖ అధికారులు తెలి పారు. దీంతో నాలుగో దశలో చెరువులు, కుంటల పునరుద్ధ రణ జరిగితే నీటి సామర్థ్యం పెరిగి ఆయకట్టుకు సాగునీరందు నుండడంతో ఆయా చెరువు, కుంటల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం 226 చెరు వులు, కుంటలు ఉన్నాయి. ఇందులో మొదటి విడత మిషన్ కాకతీయ పునరుద్ధరణలో 35 మంజూరు కాగా వాటిని పూర్తి స్థాయిలో పునరుద్ధరించినట్లు ఇరిగేషన్ ఏఈ కరుణ తెలిపారు. రెండవ విడత మిషన్ కాకతీయలో 38 చెరువు, కుంటల పున రుద్ధరణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా అందులో 25 చెరువు, కుంటల పనులు పూర్తి అయ్యాయని, మరో 13 చెరువు, కుంటల పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే మూడవ విడతలో 32 చెరువు, కుంటల పునరుద్ధర ణకు మంజూరు కాగా ఇందులో 16 చెరువు, కుంటలు ఎనభై శాతానికి పైగా పనులు పూర్తి అయ్యాయని, మరో 16 పను లను ప్రారంభించాల్సి ఉందన్నారు. చెరువుల్లో నీరు ఉండడం, ఆయకట్టు కింద వ్యవసాయ సాగు చేపట్టడం, ఇతరత్రా ఇబ్బం దులతో పనులను ప్రారంభించలేదన్నారు. ప్రస్తుతం రబీ సాగయ్యే చెరువు, కుంటల మరమ్మతుల్లో ఆలస్యం అవుతుం దని, ఆయకట్టు సాగు లేని చెరువు, కుంటల పనులను మంజూరు రాగానే ప్రారంభించి త్వరగా పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఏఈ కరుణ తెలిపారు. అలాగే 20 చెరువు, కుంటలకు పైగా నీటి సామర్థ్యం, ఆయ కట్టు పొలాలు లేకపోవడం, అటవీ ప్రాంతంలో ఉండి రూపును కోల్పోవడం వంటివి ఉన్నాయని, అటువంటివి రికా ర్డుల్లో మాత్రం ఉన్నాయన్నారు. వాటిపై సర్వే చేసి వాటిని గుర్తించనున్నట్లు తెలిపారు.



నాలుగో విడత మిషన్ కాకతీయలో పునరుద్ధరణ కోసం సిద్ధంగా ఉన్న కాన్‌చెరువు

'పవర్' ఫుల్లు

- నేటి నుంచి అన్ని వర్గాలకు నిరంతర విద్యుత్
- అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లైన్ల బిగింపు
- ఇక నుంచి రైతులకు తీరనున్న కరంట్ గోస
- జిల్లా వ్యాప్తంగా 90 వేల వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్
- ఆటోమేటిక్ స్టార్టర్ల అవసరం ఉండదిక..
- ఇప్పటికే విజయవంతమైన 24 గంటల విద్యుత్ సరఫరా







చిన్నశంకరంపేటలో స్వచ్ఛందంగా కెపాసిటర్‌ను బిగిస్తున్న రైతు

మెదక్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా మెదక్ ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి నిరంతర కరంట్ అందించిన సర్కార్ అర్ధరాత్రి నుంచి అధికారిక సరఫరాకు శ్రీకారం చుట్టింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నలకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని నిర్ణయించారు. 2017 జూలై 16 నుంచి మెదక్ ఉమ్మడి జిల్లా, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో వ్యవసాయానికి ప్రయోగాత్మకంగా 24 గంటల విద్యుత్‌ను రైతులకు అందించారు. ఇప్పటివరకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, అదనపు కొత్త లైన్ల బిగింపు, విద్యుత్ సరఫరా డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను ఇచ్చేందుకు పూర్తిస్థాయిలో అధికారులు కసరత్తు చేశారు. మెదక్ జిల్లాలో విజయవంతంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అమలు చేస్తున్నారు. జిల్లాలో 90 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు నిరంతర విద్యుత్ అందుతుంది. ముఖ్యమంత్రి ఎవరికీ సాధ్యం కాని రీతిలో ముఖ్యమంత్రి కేసీఆర్ లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ స్థాయికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్‌ను నేటి నుంచి రైతులకు అందించనున్నారు. దేశంలోనే తెలంగాణ చరిత్ర పుటల్లోకెక్కింది. ప్రభుత్వం రైతులకు 24 గంటల కరంట్ సరఫరా ద్వారా ప్రత్యేక రాష్ట్ర ప్రయోజనాలను చేతల్లో చూపిస్తుంది. 'గత ప్రభుత్వాల హయాంలో రాత్రనక, పగలనక పొలాల దగ్గర కరంట్ కోసం పడిగాపులు కాసినం, అరిగోస పడ్డం.. రాత్రి పూట కొందరు రైతులు పాములు కుట్టి, బాయిల్ల వడి సచ్చిపోయిన్రు. కేసీఆర్ రైతుల కష్టాలు తెలిసిన రైతు గనుకే అన్నదాతల గోస తీరుస్తున్నడు. ఆయన సల్లగుండాలె' ఇలా జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నది. ఇక తమకు రాత్రుళ్లు పొలాల వద్దకు పోయే బాధ తప్పిందని, విద్యుత్ కష్టాలు తీరినట్లేనని భరోసా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టగా, కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. ఇకపై సాగుకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో ఆటోమేటిక్ స్టార్టర్ల అవసరం ఉండదు. నాణ్యమైన కరంట్ సరఫరా కోసం కెపాసిటర్లు పెట్టుకోవాలని అధికారులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు రోజుకు 8.1 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. ఇప్పటి వరకు ఆరు నెలల నుంచి మెదక్ ఉమ్మడి జిల్లాలో ప్రయోగాత్మకంగా 24 గంటల విద్యుత్‌ను రైతులకు అందించారు. లోటుపాట్లన్నింటినీ సరిచేశారు. జనవరి 1, 2018 నుంచి నిరంతరం 24 గంటల కరంట్‌ను సరఫరా చేయనున్నారు. జిల్లాలో 12, 33/11 కేవీ సబ్‌స్టేషన్లను నూతనంగా నిర్మిస్తున్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు బిగించారు. మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి శంకుస్థాపన చేయగా.. పనులు కొన్ని పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయి. వీటికి అనుగుణంగా కొత్త లైన్లను సైతం ఏర్పాటు చేశారు. వానాకాలం కంటే యాసంగిలో కాస్త తక్కువ సాగు విస్తీర్ణం ఉంటుంది. సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ నిరంతర కరంట్ ఇస్తుండడంతో విద్యుత్ వినియోగం పెరగనుంది.

ఆటోమేటిక్ స్టార్టర్ల అవసరం ఉండదిక..

24 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో రైతులకు ఇక ఆటోమేటిక్ స్టార్టర్ల అవసరం ఉండదు. ఈ విషయంపై రైతులకు విద్యుత్ శాఖ అధికారులు అవగాహన కల్పించనున్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుండడంతో నిరంతరం మోటర్లు నడిచి కాలిపోయే ప్రమాదం ఉంది. మరోవైపు భూగర్భ జలాలు వృథా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నిరంతర విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఆటోమేటిక్ స్టార్టర్ల అవసరం ఉండదని రైతులే స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. వీటి స్థానంలో సెల్‌ఫోన్‌తో ఆపరేట్ చేసే మిషన్లు పెట్టుకుంటున్నారు. ఇంటి వద్ద ఉండి అవసరాన్ని బట్టి మోటర్లు ఆన్, ఆఫ్ చేసుకొనే వీలుంటుంది.

ఎలాంటి బాధ ఉండదు



ప్రభుత్వం అమలు చేస్తున్న 24 గంటల కరంట్ రైతులకు వరం. సమైక్య పాలనలో కరంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతదో తెలియకపోయేది. రాత్రనక, పగలనక బావుల వద్దే పడిగాపులు కాసేది. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ 9 గంటల విద్యుత్ ఇవ్వడంతో రైతుల కష్టాలు సగం పోయినయ్. ఇప్పుడు రైతులకు 24 గంటలు ఇవ్వడంతో ఎలాంటి బాధలు లేకుండా పోయినయ్.

- రాజ్యానాయక్, రైతు

రైతుల గోస తీరనుంది



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతన్నలు విద్యుత్ కోతలతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దశాబ్దాల తరబడి తెలంగాణ రైతులు కరంట్ గోసను అనుభవించారు. రాష్ట్రంలో రైతులు గోస పడవద్దని సీఎం కేసీఆర్ భావించారు. అనుకున్నదే తడువుగా విద్యుత్ సామర్థ్యం పెంచి ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రయోగాత్మకంగా గత జూలై 16 నుంచి నేటి వరకు నిరాటంకంగా 24 గంటల విద్యుత్‌ను రైతులకు అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి 24 గంటల విద్యుత్‌ను అందించడం సంతోషకరం. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు. మెదక్ జిల్లాలో 33/11 కేవీ 12 సబ్‌స్టేషన్ల పనులు పురోగతిలో ఉన్నాయి. కొన్ని పూర్తయ్యాయి. రైతులకు అవసరమైన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు అందించాం. కొత్తలైన్లను నిర్మించాం.

- పద్మాదేవేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్

ప్రయోగాత్మకం.. విజయవంతం



రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా ప్రయోగాత్మకంగా మెదక్ జిల్లాలో విజయవంతంగా రైతులకు విద్యుత్ సరఫరా చేశాం. ఇందుకు కావాల్సిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్తలైన్లు బిగించాం. విజయవంతంగా రైతులకు విద్యుత్‌ను 24 గంటల పాటు అందిస్తున్నాం. దీని కోసం 8.1 మిలియన్ల కరెంటు అవసరముంది. దీనికి అనుగుణంగా జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశాం.

- శ్రీనాథ్, విద్యుత్ శాఖ ఎస్ఈ

రైతులకు అన్నివిధాల మేలు



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులకు అన్నివిధాలుగా మేలు చేకూరుతుంది. 9 గంటల కరంట్‌ను పగటి పూట ఇచ్చి, ఇప్పుడు 24 గంటల ఉచిత కరంట్‌ను ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. మాకు ఇక రాత్రిపూట కష్టాలు దూరమైనట్లే. ఇన్ని రోజులు పంట వేసిన మేం కరంట్ కోసం కండ్లు కాయలు కాసేలా పడిగాపులు కాసినం.కరంటు మంచిగా వస్తే మోటర్లు కాలిపోవు.

- లాల్‌సింగ్, రైతు



ఆన్‌లైన్ గ్రీటింగ్స్

మెదక్, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరంలో మీ ఆశలకు ఊపిరి పోస్తూ.. మీరు తలపెట్టిన అన్ని పనుల్లో విజయం సాధించాలని కోరుకుంటూ.. మీకు, మీ కుటుంబసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని వాట్సప్, ఫేస్‌బుక్‌లలో కొత్త సంవత్సర గ్రీటింగ్‌లు హల్‌చల్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలో ప్రధాన ఆయుధంగా మారింది. కొత్త సంవత్సరం రాబోతున్నందున ఇప్పటికే చాలా మంది సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు చెబుతున్నారు. నూతన సంవత్సర వేడుకలకు ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఉంది. డిసెంబర్ 31 రాత్రి 12 గంటల నుంచి గ్రీటింగ్స్ కోసం సోషల్ మీడియాలైన వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్‌లతో పాటు సెల్ మెసేజ్‌లపైనే యువత ఆసక్తి చూపుతున్నది. ఆత్మీయులు ఎంత దూరం ఉన్నా అరచేతిలో నుంచే నిమిషాల్లో శుభాకాంక్షలు చెబుతున్నారు. వీడియో కాలింగ్ ద్వారా నేరుగా మాట్లాడుకుంటూ గ్రీటింగ్ చెప్పుకోవచ్చు. వాట్సప్ గ్రూపుల్లో సైతం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు మొగ్గు చూపుతున్నారు. ఒకప్పుడు జనవరి 1 వారం రోజుల ముందు నుంచే గ్రీటింగ్ కార్డులు కొనుగోలు చేసేవారు. ఇప్పుడు గ్రీటింగ్ కార్డుల సందడి పోయింది. కాలానుగుణంగా యువతీ యువకులు, విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

నర్సాపూర్

ntnews.com ntmedak.com

ముగిసిన ఉపాధి హామీ సోషల్

ఆడిట్ గ్రామసభలు



గ్రామసభలో వివరాలు వెల్లడిస్తున్న డీఆర్‌పీ

కొల్చారం: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభలు ఆదివారంతో ముగిశాయి. ఉపాధి హామీ పథకం ద్వారా 1-09-2016 నుంచి 30-09-2017 వరకు చేపట్టిన పనులకు 10వ విడత సోషల్ ఆడిట్ నిర్వహించడానికి గత నాలుగు రోజులుగా డీఆర్‌పీల నేతృత్వంలో వీఎస్‌ఏలు ఇంటింటికీ తిరిగి కూలీల చెల్లింపు, ఇబ్బందులతో పాటు ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని వివరాలను నమోదు చేశారు. అలాగే హరితహారంలో రైతుల పొలం గట్ల వెంట నాటిన మొక్కలను లెక్కలు వేశారు. వీటిలో అవకతవకలు, జరిగిన పనులపై సమీక్షలు నిర్వహించడానికి ఆదివారం కొల్చారంలో గ్రామసభ జరిగింది. గత సంవత్సర కాలంగా చేపట్టిన పనులకు సంబంధించి వివరాలను డీఆర్‌పీ చదివి వినిపించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గ్రామసభలు మొదలు కాగా ఆదివారం ముగిశాయి. ఈ గ్రామసభలో సర్పంచ్ నీరుడి కమలాబాయి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు దేవన్నగారి శేఖర్, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, ఫీల్డు అసిస్టెంట్ ఆంజనేయిలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారసింహ ఆలయానికి

రూ.లక్ష విరాళం



సర్పంచ్ సువర్ణఅశోక్ గౌడ్‌కు
విరాళం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

నర్సాపూర్‌రూరల్: మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహ ఆలయానికి అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు లక్ష రూపాయల విరాళం అందించారు. విరాళాన్ని గ్రామ సర్పంచ్ సువర్ణఅశోక్‌గౌడ్‌కు ముదిరాజ్ సంఘ సభ్యులు అందించారు. కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చింతల విఠల్, సంఘ సభ్యులు యాదగిరి, వెంకటయ్య, లక్ష్మీనర్సయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ప్రక్షాళన'తో రైతులకు ఉపయోగం



ప్రక్షాళనలో పాల్గొన్న వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గుప్తా

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: క్షేత్రస్థాయిలో ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు ఆస్కారం లేకుండా రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ప్రభుత్వం తీసుకున్నదని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో రెండవ విడుత భూరికార్డుల ప్రక్షాళన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎల్లమ్మదేవాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పూజలు



శివ్వంపేట: అయ్యప్పకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: రేణుకా ఎల్లమ్మదేవాలయంలో ఆదివారం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి స్థానిక గౌడసంఘం నాయకులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. త్వరలో నిర్మించబోయే గౌడ కమ్యూనిటీ హాలుకు రూ.40లక్షలు మంజూరు చేయించినందుకు మదన్‌రెడ్డికి ప్రత్యేకగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

శబరికి తరలిన అయ్యప్ప స్వాములు

శివ్వంపేట: మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు 41రోజులుగా భక్తిశ్రద్ధలతో వారి మండల దీక్షలను పూర్తి చేసుకొని ఆదివారం శబరిమలైకి బయల్దేరి వెళ్లారు. శివ్వంపేట కోదండ రామాలయంలో గురుస్వామి శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో సన్నిదానంలో ప్రత్యేక పూజలతో పాటు పడి పూజ నిర్వహించారు. అనంతరం ఇరుముళ్ల పూజ చేపట్టి శబరికి పయణమయ్యారు.

పడిపూజకు హాజరైన ఎమ్మెల్యే

పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్‌లతో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వాములు రమేశ్, శ్యామ్‌సుందర్ గుప్తా తీర్థప్రసాదాలు అందజేశారు.

చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల రద్దీ


చిలిపిచెడ్: చిట్కుల్ గ్రామ శివారులోని మంజీరానది తీరాన వెలిసిన చాముండేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఆదివారం సెలవు, నూతన సంవత్సరంలో భాగంగా భక్తులతో సందడిగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన అర్చకుడు ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

లక్ష్మీనారసింహుడికి పూజలు


శివ్వంపేట: మండలంలోని సికింద్లాపూర్ లక్ష్మీసమేత నారసింహుడి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు హాజరై స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీసమేత నారసింహుడికి అభిషేకం, అర్చన మొదలైన పూజలు నిర్వహించారు. ఆలాగే కింద దేవాలయం ప్రాంగణంలో దంపతులు సత్యనారాయణ వ్రతాలను ఆచరించారు. స్వామివారికి ఒడిబియ్యం, పట్టువస్త్రాలు తలనీలాలు సమర్పించారు. ఈవో సారా శ్రీనివాస్ ఆలయం వద్ద ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు ధనుంజయశర్మ, సర్పంచ్ సురేందర్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



నర్సాపూర్: ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



చిలిపిచెడ్ : చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



స్వామివారికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

పట్టణంలో నయా జోష్



బేకరీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న కేకులు

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: పట్టణంలో 31 డిసెంబర్ సందడి నెలకొన్నది. బేకరీ, స్వీటు దుకాణాలు, మాంసం, మద్యం దుకాణాల వద్ద జనం కిక్కిరిసిపోయారు. 31 డిసెంబర్‌తో పాటు ఆదివారం కావడంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొన్నది. పట్టణంలోని ఆయా బేకరీల నిర్వాహకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి బాబూజగ్జీవన్‌రాం విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా టెంట్లను వేసి కేకుల అమ్మకాలు చేపట్టారు. రూ.200 కిలో అమ్మే కేకు రూ.150పెట్టి ఆఫర్లతో జనాలకు అమ్ముతున్నారు. అలాగే మాంసం, మద్యం దుకాణాల వద్ద జనం రద్దీ నెలకొన్నది.

గొల్లపల్లిలో మల్లికార్జున

జాతర ప్రారంభం

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శివ పంచాయతన సహిత కేతకీభ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఆదివారం ప్రారంభమైంది. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గంగకు వెళ్లడం, సుప్రభాతసేవ, దేవతా పూజ, అభిషేకం, హారతి, తీర్థప్రసాదవితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించామని గౌడ సంఘం ఉపాధ్యక్షుడు, ఆలయ నిర్వాహకుడు రాధామల్లేశ్‌గౌడ్ పేర్కొన్నారు.

కరాటేలో రాష్ట్రస్థాయికి

వట్‌పల్లి విద్యార్థులు

వట్‌పల్లి: బీరంగూడలో శనివారం జరిగిన ఫోర్త్ లెవల్ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ-కరాటేపోటీల్లో వట్‌పల్లి మండలానికి చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కరాటే మాస్టర్ అశోక్ తెలిపారు. శాంతినికేతన్ పాఠశాలకు ఎందిన పి.నందిని(గోల్డ్‌మెడల్), మనీష్ (గోల్డ్‌మెడల్), మోడల్ స్కూల్‌కు చెందిన కిశోర్ (సిల్వర్), ప్రశాంత్ (సిల్వర్) మెడల్స్ సాధించారు. అదే విధంగా ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే పోటీల్లో 16 మంది విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు అర్హులైన వారు పొందాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన తోట్ల శేకవ్వకు కల్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ.75,116 ల చెక్కును స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెండ్లి బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మచైర్మన్ దిలీప్‌కుమార్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్, గ్రామసర్పంచ్ పరమేశ్, నాయకులు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం...

ఖతర్ దేశం పర్యటించి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కంగ్టి మండలం బోర్గి గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ టీఆర్‌ఎస్ నాయకులు అబ్రహం, సంగారెడ్డి, చిమ్నిబాయి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు గాలికుంటు టీకాలు



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న దృశ్యం

మనూరు: సీజనల్ వ్యాధుల నివారణకు పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి వీరేశం తెలిపారు. ఆదివారం నాగల్‌గిద్ద మండల పరిధిలోని వల్లూర్ గ్రామంలో పశువులకు గాలి కుంటు టీకాల కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి టీకాలను వేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు గానూ ఆయా గ్రామాల రైతులు సకాలంలో స్పందించి పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలన్నారు. టీకాల వల్ల పశువులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగణపతి, గ్రామ సర్పంచ్ పండరి, పీఎస్‌సీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి, ఎంపీటీసీ సుందరమ్మ, సిబ్బంది సంగప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సౌజన్యంతో అయ్యప్ప పడిపూజ

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: జనవరి 1వ తేదీన నారాయణఖేడ్‌లో స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దంపతుల సౌజన్యంతో అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించనున్నట్లు అయ్యప్ప గురుస్వామి అశోక్ శెట్కార్ ఆదివారం తెలిపారు. ఈ పూజా కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు గురుస్వామి అశోక్ శెట్కార్ ఫాంహౌజ్‌లో నిర్వహించనున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అయ్యప్ప స్వాములు పాల్గొననున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పడిపూజ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్ మండలం తుర్కపల్లిలో ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులచే నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో ఆరవ రోజైన ఆదివారం విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు గ్రామంలోని వీధులను శుభ్రం చేయడంతో పాటు పలు చోట్ల పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలిగించి చదును చేశారు.

ఉచితంగా మధుమేహం పరీక్షలు

కల్హేర్: మండలంలోని బాచేపల్లి గ్రామంలో ఎంపీ బీబీపాటిల్ సౌజన్యంతో హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు మునీర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో మధుమేహం అధికంగా వస్తుందన్నారు. గ్రామానికి చెందిన 150 మందికి పరీక్షలు చేపట్టగా 15 మందిలో మధుమేహం ఉన్నట్లు పరీక్షలో తేలిందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు భాస్కర్, సంగయ్య, కాల్వ అంజిరెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుండు మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలి

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: దత్తాత్రేయ కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యను అధికారులు పరిష్కరించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సాయిరాం అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీ బీజేపీ నాయకులు పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో తీవ్రమైన రీతిలో పారిశుద్ధ్య సమస్య ఉందని కాలనీవాసులు తెలిపారు. మురుగు కాల్వలు లేని కారణంగా మురికి నీరు ఇండ్ల మధ్య వచ్చి చేరుతుందని, తద్వారా దుర్వాసనతోఇబ్బందులు పడుతున్నామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రియల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్) 300/500 గ|| ఫ్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్వా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూపు ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS

• Ozone County L.P.No.34, HMDA Approved
• ఎలక్ట్రిసిటీ, డ్రైనేజ్, అన్ని సి.సి.రోడ్స్
కొలెటరల్ లింక్ రోడ్ 1.5 కి.మీ.
• 24x7 సెక్యూరిటీ, 4 కి.మీ. దూరంలో MMTS రైల్వే స్టేషన్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు.
9849588299

★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాస్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్ , గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

ఆదిభట్ల, నాదర్‌గుల్, బొంగుళూరు, మన్నెగూడ, కొంగర, రావిరాల, మంగల్‌పల్లి, తుర్కయాంజాల్ ప్రాంతాలలో ప్లాట్లు, భూములు, ఇళ్ళు కొంటాము అమ్ముతాము, రాసిస్తాము.
WANTED DEVELOPMENT SITES


అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056,79816 16367

hmda JB'S SERENE CITY
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★ BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమన్‌గల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont : 8885731233 9948033142

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD డైరెక్టర్
9010708466

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయాణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144.
NT-186362

★ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ : 9949243621.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622.
NT-186362

hmda APPROVED LAYOUT
L.P.No. : 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts, 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

WANTED

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG_10483

★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

OLD AGE HOME


★శ్రీ క్రిష్ణ ఓల్డ్‌ఏజ్ హోం నందు వృద్ధుల సేవ చేయుటకు స్త్రీ/పు||లు కావలెను. మంచి జీతం + ఉచిత వసతి + భోజనం. సంప్రదించగలరు Hydలో. Ph: 9666888934/ 9666888932
NT-194982

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పిల్లలూ.. కళ్లు జాగ్రత్త!



- సెల్‌ఫోన్లు, టీవీలతో ముప్పు
- అవసరమైనంత వెలుగు లేక కంటిపై ఒత్తిడి
- దుమ్మూధూళితోనూ ప్రభావం
- పోషకాహార లోపంతోనూ సమస్యలు
- దృష్టిలోపంతోపాటు అలర్జీలు
- ఐదారేళ్ల వయసు నుంచే భూతద్దాలు
- జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు

'సర్వేంద్రియానాం.. నయనం ప్రధానం..' అంటారు. కానీ, నేడు ఆ నయనానికి ప్రమాదం పొంచి ఉన్నది. సెల్‌ఫోన్లు, టీవీలతో అందరిలోనూ దృష్టిలోపం తీవ్రమవుతున్నది. ముఖ్యంగా చిన్నారులపై తీవ్రప్రభావం కనిపిస్తున్నది. దీనికితోడు ఎలక్ట్రికల్ వెలుతురూ దెబ్బ తీస్తున్నది. ఒకనాడు తాతయ్య, అమ్మమ్మలకు కనిపించిన భూతద్దాలు ఇప్పుడు ఐదారేళ్ల వయస్సు పిల్లలు పెట్టుకోవడం మామూలే అయింది.

– మెదక్ కల్చరల్



రాష్ట్రంలో సుమారు 48శాతం ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది. ఇందులో 30శాతం వరకు పదిహేనేళ్ల వయస్సు వారేనని వెలుగులోకి వచ్చింది. సమాజంలో పెరుగుతున్న చదువు ఒత్తిడి, వెలుతురుకు దూరమవడం, వాతవరణంలో పెరిగిపోతున్న కాలుష్యం కూడా కంటి చూపు దెబ్బతినేందుకు కారణమవుతున్నట్లు తెలుస్తున్నది. ఇటీవలి కాలంలో వీడియోగేమ్స్, రైమ్స్, కార్టూన్ చానెళ్లకు పిల్లలు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. స్మార్ట్‌ఫోన్లు, టీవీలతోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో మానసిక రుగ్మతలతో పాటు కళ్లకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు. స్కూళ్లకు వెళ్లాల్సిన సమయంలో దవాఖానల చుట్టూ తిరిగేవారు ఎక్కువగానే కనిపిస్తున్నారు. తెలంగాణ పాఠశాలల్లో పిల్లలలో హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి క్రమేపీ పెరుగుతున్నట్లుగా సర్వేల్లో వెల్లడిస్తున్నారు. ఎక్కువగా చిన్నారుల్లో దూరపు చూపు సమస్య ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇంకా దుమ్మూధూళి వల్ల కళ్లల్లో అలర్జీ పెరిగిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సహజ వెలుతురు ముఖ్యం..

కళ్లకు అవసరమైనంత సహజ వెలుతురులో ఉండడం ఎంతో అవసరం. కానీ, ఇటీవలి కాలంలో పెరుగుతున్న సౌకర్యాలతో పొద్దంతా కూడా కరెంట్ వెలుగుల్లోనే గడపాల్సి వస్తున్నది. ఒక్కోసారి మసక వెలుతురులోనూ ఉండాల్సి వస్తున్నది. ఇలాంటి కారణాల వల్ల కళ్లపై భారం పడుతున్నది. ఎక్కువ శాతం కృత్రిమ వెలుతురులో ఉండి ఒక్కసారి సహజ వెలుగులోకి రావడం వల్ల కూడా కొంతవరకు ఒత్తిడి పెరుగుతుంది. దీని వల్ల కూడా చిన్నారులు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా లైట్ల వెలుగుల్లో ఫోన్లు ఆడడం, టీవీలు చూడడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

ప్రభావం చూపుతున్న ఫోన్లు.. టీవీలు..

నిజానికి ట్రాయ్ నిబంధనల ప్రకారం 18 ఏళ్లలోపు పిల్లలు సెల్‌ఫోన్ వాడకూడదన్న నిబంధన ఉన్నది. వీటి వినియోగం వల్ల పిల్లల్లో ఆలోచనా శక్తి క్రమేపీ మొద్దుబారే ప్రమాదమున్నది. ముఖ్యంగా సెల్‌ఫోన్ల నుంచి వచ్చే రేడియోధార్మిక కిరణాలు సున్నితమైన మెదుడు కణజాలాన్ని నాశనం చేస్తాయి. ఇది చిన్నపిల్లలో మరీ ఎక్కువగా ఉంటుంది. నిమిషానికి 12 నుంచి 14సార్లు కనురెప్పలు మూయాలి. కానీ, అలా చేయకుండా అదే పనిగా సెల్‌ఫోన్ చూస్తే కార్నియా దెబ్బతింటుంది. కళ్లలో డ్రైనెస్(పొడిబారి) ఏర్పడి తీవ్ర ఒత్తిడి పడుతుంది. దీంతో చూపు తగ్గే ముప్పు ఉంటుంది. అయితే చాలామంది తల్లిదండ్రులు పిల్లలు మారాం చేస్తున్నారనో.. లేదా గొప్పలు చెప్పుకోవడానికో సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు ఇస్తున్నారు. లేదంటే టీవీల ముందు గంటలకొద్దీ అతుక్కుపోతున్నారు. దీని వల్ల చిన్నవయసులోనే కళ్లతో పాటు మానసిక ఎదుగుదల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఐదారేళ్ల వయసు నుంచే భూతద్దాలు పెట్టుకుని తిరుగుతున్నారు.



పెరుగుతున్న అలర్జీ సమస్యలు..

ప్రస్తుతం రోజురోజుకూ కాలుష్యం పెరుగుతున్నది. పిల్లలు బయటి వాతావరణంలో ఆడడం కూడా ప్రమాదకరంగా మారుతున్నది. దుమ్మూధూళిలో ఆడడం, కళ్లను సక్రమంగా శుభ్రం చేసుకోకపోవడం వల్ల అలర్జీ సమస్యలు వస్తున్నవి. పిల్లలను బైక్‌పై బయటకు తీసుకెళ్లినప్పుడు ముందు కూర్చోబెట్టుకోవడం వల్ల కూడా చల్లని, కలుషిత గాలి తాకి కళ్లపై ప్రభావం పడుతున్నది.

పోషకాహార లోపం..

ఇటీవలి కాలంలో పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇదే విషయాన్నే అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. పోషకాహారం సరిగ్గా అందకపోవడం వల్ల కూడా కంటి వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచే పోషకాహారం విషయంలో తల్లిదండ్రులు దృష్టిపెట్టాలనీ, ముఖ్యంగా కళ్లకు అవసరమైన 'ఏ' విటమిన్ దొరికే ఆకు కూరలు, ఇతర పండ్లను ఎక్కువగా అందించాలని సూచిస్తున్నారు.

ఆదిలోనే గుర్తిస్తే మేలు..

పిల్లలను ఎప్పుడూ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. ఎక్కువ సమయం టీవీలకు అతుక్కుపోకుండా చూడాలి. టీవీలకు దగ్గరగా కాకుండా దూరంలో కూర్చొమని చెప్పాలి. పాఠశాలల్లో బోర్డుపై రాసే అక్షరాలు సరిగ్గా కనిపిస్తున్నాయో?



లేదో? అడిగి తెలుసుకోవాలి. సెల్‌ఫోన్లతో ఆడనీయద్దు. ముఖ్యంగా రాత్రివేళ ఫోన్ అసలే ముట్టనీయద్దు. తదేకంగా టీవీ, ఫోన్లు చూడడటం వల్ల కళ్లలో ఉండే నీటిపొరపై ఒత్తిడి పెరిగి కంటి వ్యాధులు వచ్చే ప్రమాదముంటుంది. వీలైనంత వరకు చిన్నారుల్లో దృష్టి లోపాలను ఆదిలోనే గుర్తించాలి. ఇలా చేయని పక్షంలోనే సమస్య ముదిరి ఆపరేషన్‌కు దారితీస్తుంది. ఒక్కోసారి చూపు కోల్పోయే ప్రమాదముంటుంది. ఇదే విషయాన్ని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. టీవీలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని చిన్నారుల తల్లిదండ్రులను హెచ్చరిస్తున్నారు.

సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలి



బరువు తక్కువగా ఉన్న పిల్లల్లో, ఎదుగుదల సరిగ్గా లేని పిల్లల్లో కంటి సమస్యలు ఎక్కువగా వచ్చే ముప్పు ఉన్నది. దుమ్ము, ధూళిలో తిరగడం వల్ల కూడా కళ్లపై భారం పడుతుంది. ఎక్కువగా ఏ విటమిన్ అందే ఆహారాన్ని పిల్లలకు అందించాలి. చదువు కునేటప్పుడు మసక వెలుతురు లేకుండా మంచి వెలుతురులోనే చదువుకునే ఏర్పాట్లు చేయాలి. తరుచూ కంటి పరీక్షలు చేయించాలి.

– ఎం. గిరిధర్, పిల్లల వైద్యుడు





నయాసాల్

జోష్‌ఫుల్

- జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు
- కిక్కిరిసిన బేకరీలు, మద్యం దుకాణాలు
- పలు డిజైన్లలో కేకుల తయారీ
- కేక్‌లపై ప్రత్యేక ఆఫర్లు
- ఊపందుకున్న అమ్మకాలు
- సాంకేతిక మాధ్యమాల్లో శుభాకాంక్షలు
- న్యూఇయర్‌కు ఘన స్వాగతం



విద్యుత్ కాంతుల్లో హోటల్

మెదక్, నమస్తే తెలంగాణ : కాలగమనంలో మరో సంవత్సరం గడిచిపోయింది.. కళ్ల ముందే ఏడాది కరిగిపోయింది. ఎన్నో తీపి.. చేదు జ్ఞాపకాలను మిగిల్చి 2017 సంవత్సరం ఆదివారం అర్ధరాత్రితో ముగిసింది. అర్ధరాత్రి 12 గంటలు కాగానే 2018 కొత్త సంవత్సరానికి ప్రజలు కోటి ఆశలతో స్వాగతం పలికారు. ప్రతిఒక్కరూ ఆనందోత్సవాల మధ్య నూతన సంవత్సర సంబురాలకు శ్రీకారం చుట్టారు. కేక్‌లను కట్‌చేసి ఆనందాలను పంచుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సరపు శుభకాంక్షలు తెలుపుకొని నృత్యాలతో మునిగిపోయారు. జిల్లా కేంద్రంతో పాటు తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట పెద్ద శంకరంపేట, చేగుంట పట్టణాలతో పాటు పలు గ్రామాల్లో యువకులు హ్యాపీ న్యూఇయర్ అంటూ కేరింతలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ బంధుమిత్రులకు, ఆత్మీయులకు, స్నేహితులకు మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్లు, ఇతర సాంకేతిక మాధ్యమాల ద్వారా నూతన సంవత్సరల సందేశాలు పంపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


వైన్స్ వద్ద బారులు తీరిన ప్రజలు


కొనుగోలుతో రద్దీగా బేకరీ



కిటకిటలాడిన బేకరీలు.. ఫాస్ట్‌పుడ్ సెంటర్లు..

నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌లను కట్ చేయడం ఆనవాయితీగా ఉండడంతో పెద్ద ఎత్తున వ్యాపారస్తులు కేక్‌లను తయారు చేసి ప్రత్యేక విక్రయకేంద్రాలను ఏర్పాటు చేసి విక్రయించారు. నూతన సంవత్సర డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని వ్యాపారస్తులు కేకులను పలు డిజైన్లలో తయారు చేయడంతో పిల్లలను, పెద్దలను అమితంగా ఆకట్టుకున్నాయి. వెనిలా కేక్, స్ట్రాబెర్రీ, బట్టర్ స్కాచ్, ఫ్రూట్‌కేక్, కూల్‌కేక్‌లతో పాటు నోరూరించే కేక్‌లపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. ఫాస్ట్‌పుడ్ సెంటర్లలో అమ్మకాలు ఊపందుకున్నాయి. హోటళ్లు, స్వీట్ హౌస్‌లు, బేకరీల వద్ద ఆఫర్లతో బ్యానర్లు ఏర్పాటు చేశారు. పలు హోటళ్ల నిర్వహకులు చికెన్, మటన్, దమ్ బిర్యానీ, వెజ్ బిర్యానీ వెజిటేబుల్ బిర్యానీలపై ఆఫర్లు ప్రకటించి అమ్మకాలు జరిపారు.



చికెన్ కొనుగోలు చేస్తూ..


చికెన్ కబాబులు

మద్యం దుకాణాల వద్ద సందడి...

మద్యం దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి పోయాయి. ఆదివారం సాయంత్రం నుంచే మద్యం ప్రియులు పెద్ద ఎత్తున మద్యాన్ని కొనుగోలు చేశారు. అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ విందు, వినోదాలతో గడిపారు.

పోలీసుల బందోబస్తు..

నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి ఘటనలు జరుగకుండా ఎస్పీ చందనదీప్తి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో బందోబస్తు నిర్వహించారు.

సిద్దిపేటకు నూతన చిహ్నం క్లాక్‌టవర్

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ సిద్దిపేట

మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, కలెక్టరేట్ నమస్తే తెలంగాణ : స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో రాష్ట్రంలోనే సిద్దిపేట ప్రథమ స్థానంలో ఉందని.. ప్రజల భాగస్వామ్యం, మున్సిపల్ పనితీరు వల్లనే ఇది సాధ్యమైందని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట కోర్టు చౌరస్తాలో నూతనంగా నిర్మించిన క్లాక్ టవర్‌ను ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ క్లాక్‌టవర్ సిద్దిపేటకు నూతన చిహ్నంగా మారనుందన్నారు. రెండు నెలలు ఆలోచించిన తర్వాత కోర్టు చౌరస్తాలో క్లాక్ టవర్‌ను నిర్మించామన్నారు. రూ. 279 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చేపట్టామన్నారు. రూ.25 కోట్లతో కోమటి చెరువు వద్ద బొటానికల్ గార్డెన్ శిల్పారామం, నైట్‌బజార్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ పార్కు, రాగ్‌గార్డెన్, మ్యూజికల్ పౌంటేన్‌ను రెండు నెలల్లో అందుబాటులోకి తెస్తామని కోమటిచెరువు ఆవరణలో మల్టీప్లెక్సీ థియేటర్ నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోనే అధునాతన రైతుబజారును ఈ నెల 9న ప్రారంభించనున్నామన్నారు. సిద్దిపేటలో తెలుగు లలితా కళా తోరణం తరహాలో పది రోజుల్లో వెయ్యి మంది కూర్చునే సామర్థ్యంతో నిర్మించిన ఓపెన్ ఎయిర్ అడిటోరియాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రూ.5 కోట్లతో సిద్దిపేట పట్టణానికి టౌన్ హాల్‌ను నిర్మిస్తున్నామన్నారు. రూ.రెండున్నర కోట్లతో ఉపాధ్యాయ భవనం, రూ.2 కోట్లతో జగ్జీవన్‌రామ్ భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రూ.50 కోట్లతో రింగురోడ్డు వెడల్పు పనులు పూర్తి చేశామని, త్వరలోనే రింగు రోడ్డు చుట్టూ బట్టర్ ఫ్లై లైట్లను అమర్చనున్నామన్నారు. రూ.15కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు.


క్లాక్‌టవర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రతిభ ఉన్న గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు అవకాశాలు కల్పించి వారిని జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేసేందుకు హెచ్‌సీఏ రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో వెంకటస్వామి మెమోరియల్ 20-20 క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం హెచ్‌సీఏ ఆధ్వర్యంలో వెంకటస్వామి మెమోరియల్ 20-20 క్రికెట్ టోర్నమెంట్ (టీటీఎల్)ను మంత్రి ప్రారంభించి సిద్దిపేట - నిజామాబాద్ జిల్లా జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మంత్రి సరదాగా క్రికెట్ ఆడారు. ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి సౌకర్యాలతో సిద్దిపేట స్టేడియాన్ని ఏర్పాటు చేశామని, 15 రోజుల్లోగా ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 8 జిల్లా జట్లు ఇక్కడ క్రికెట్ పోటీల్లో పాల్గొననుండడం సంతోషమన్నారు. త్వరలోనే జాతీయస్థాయి క్రీడాపోటీలు నిర్వహించేందుకు సిద్దిపేటలో 60 రూమ్‌లతో త్రీస్టార్ హోటల్‌ను నిర్మిస్తున్నామన్నారు. హైదరాబాద్‌కే పరిమితమైన క్రికెట్ క్రీడలో గ్రామీణ స్థాయి క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి సత్తా చాటాలన్నారు. సిద్దిపేటలో క్రికెట్ సౌకర్యాలు, క్రీడామైదానాల అభివృద్ధికి హెచ్‌సీఏ నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందించాలన్నారు. ఈ నెల 9న జరిగే ఫైనల్ మ్యాచ్‌ను తాను స్వయంగా తిలకిస్తానన్నారు. మాజీ మంత్రి వినోద్ మాట్లాడుతూ తొలిసారిగా మా నాన్న ఎంపీగా సిద్దిపేట నుంచి గెలిచారని, అక్కడ మా నాన్న పేరుతో టోర్నమెంట్ ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

సిద్దిపేటపై నిజామాబాద్ జట్టు విజయం : కాగా తొలి రోజు మ్యాచ్‌లో నిజామాబాద్ జట్టు సిద్దిపేటపై విజయం సాధించింది.


బ్యాటింగ్ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

మల్లన్న క్షేత్రంలో భక్తుల కిటకిట

స్వామి వారిని దర్శించుకున్న భక్తులు


రాజగోపురం వద్ద భక్తుల రద్దీ

చేర్యాల : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం సందర్భంగా స్వామి వారి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొన్నది. కొమురవెల్లి మల్లన్న స్వామి నామస్మరణలతో ప్రముఖ శైవక్షేత్రం పులకరించింది. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం, స్వామి వారి కల్యాణం నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ మల్లన్న దర్శనం కోసం సుమారు 10వేల మంది భక్తులు కొమురవెల్లి వచ్చినట్లు, దీంతో రూ.4లక్షల మేరకు ఆదాయం రానుందన్నారు. స్వామి వారి క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తునికి అన్ని వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మల్లికార్జునస్వామి వారిని మాజీ మంత్రి సునితాలక్ష్మారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.


హారతి ఇస్తున్న పూజారులు